




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 19, జూన్, 2025




# ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నాం...

డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

- గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన ఆర్టీసీ రూట్ లను ప్రతిపాదించా
- మహిళల ఉచిత బస్సు ప్రయాణం కొరకు ఆర్టీసీకు 6210 కోట్ల చెల్లింపు
- మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన నూతన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం



ఖమ్మం బ్యూరో/ మధిర, సూర్య మేజర్ న్యూస్ జూన్ -18: ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు. ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందని అన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనని అన్నారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు.

వివరాలు 5 లో..



# సమస్యల శాశ్వత పరిష్కారం చూపేవరకు విశ్రమించను

- ప్రజలు ఆశించిన అభివృద్ధిని సాకారం చేయడమే లక్ష్యం
- ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం
- ప్రభుత్వ భవనాలు, నిర్మాణాల నిర్వహణ భాధ్యతను అధికారులు విస్మరించొద్దు
- పాల్వంచ ఏజెన్సీలోని ప్రతిగ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- రూ 1కోటి 46లక్షల నిధులతో సీసీ రోడ్ల డ్రైన్‌ల, మంచినీటి పథకానికి నిర్మాణానికి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- ఆవిష్కృతకంగా ఉన్న సమస్యలుకు శాశ్వత పరిష్కారం చూపించేంతవరకు విశ్రమించను అని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కారేగట్టు, సత్యనారాయణపురం, ప్రభాత్ నగర్, తావిశలగూడెం, పాండురంగాపురం, పాత సూరారం, సోములగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో రూ 1కోటి 46లక్షల తో సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు.

వివరాలు 2 లో..




# నిబంధనల ప్రకారం పకడ్బందీగా గురుకులాల నిర్వహణ..

డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

- గ్రామీణ ప్రాంతాలలో నూతన బస్సు రూట్ సర్వీస్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- గురుకులాల్లో మంజూరైన సీట్లను పూర్తి స్థాయిలో నింపాలి
- ప్రతి గురుకులంలో తప్పనిసరిగా దోమల మెష్ జాలి ఏర్పాటు చేయాలి
- గురుకులాలను రెగ్యులర్ గా ఉన్నతాధికారులు తనిఖీ చేయాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖల మంత్రితో కలిసి సమీక్షించిన డిప్యూటీ సిఎం

7లో

# తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కొరకు విద్యార్థుల ఎంపిక




### 4వ తరగతి విద్యార్థులకు పలు క్రీడా విభాగాలు నిర్వహించిన ఎంఈఓ జుంకీలాల్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండల కేంద్రం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ లో విద్యార్థుల ప్రవేశం కొరకు మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ ఆధ్వర్యంలో ఎంపిక నిర్వహించారు.ఈ ఎంపికలో మండలంలోని 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు 40 మంది హాజరైయ్యారు. హాజరైన విద్యార్థులందరికీ పలు క్రీడా విభాగాల్లో టెస్ట్ నిర్వహించారు. పలు అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 26,27న జిల్లాస్థాయి ఎంపికకు పంపించడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. జిల్లాస్థాయిలో మెరుగైన ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి ఎంపికకు పంపించడం జరుగుతుందని విద్యాశాఖ అధికారి జుంకీలాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు బానోతు అరుణ, చింతలపూడి యుగంధర్, సురేఖ, రవ్వ కనకమ్మ, గుగులోత్ నాగేశ్వరరావు, నాగమణి, బానోతు నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు అవగాహన సదస్సు విజయవంతం




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండల కేంద్రంలో ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్ అసోసియేషన్, హనుమాన్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ప్రోపరేటర్స్ మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రణీత్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సు విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి సుమారు 1500 మంది రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీనారాయణమ్మ హాజరై మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు ప్రతి సంవత్సరం విధిగా చేయించుకొని భూ సాంద్రతను బట్టి పంటలను వేసి అధిక దిగుబడి పొందాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయాన్ని చేసి రసాయనక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని, ఎక్కువ స్థాయిలో కూరగాయలను పండించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అంతర్గత పంటలుగా మునగ, పామాయిల్ పంటలకు తగిన ప్రాధ్యాన్యత ఇచ్చి ఎక్కువగా పండించాలని సూచించారు. ప్రభుత్వం ఆ పంటలకు సబ్సిడీ రూపంగా నిధులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ అధికారి మణుగూరు తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, ఏఈఓలు లెనిన్, బాలరాజు, ఎంపీడీవో వి శ్రీనివాసరావు, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఫెర్టిలైజర్స్ జిల్లా అధ్యక్షులు నాలాసోమ్ సుందర్, వ్యామసాని జనార్దన్, గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, మానాల వెంకటేశ్వర్లు, మానాల నారాయమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, మానాల సతీష్, మానాల శ్రవణ్, మానాల ప్రణీత్, తిరుకొల్లూరి వెంకటేశ్వర్లు, మాడే మంగయ్య, వివిధ గ్రామాల నుండి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మంచితనానికి మారుపేరుగా ఏరియా ఉద్యోగులు, అధికారులు, నాయకులు

### పేదింటి అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని, ఏరియా వర్క్ షాప్ లోని ఉద్యోగులు, అధికారులు, నాయకులు మంచితనానికి మారుపేరుగా నిలిచారు. వర్క్ షాప్ హెచ్.ఓ.డి, డీజీఎం, టి. శ్రీకాంత్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, వర్క్ షాప్ ఉద్యోగులు ఒక పేదింటి అమ్మాయి పెళ్లి కొరకు ఎంతో సహృదయంతో, మంచి మనసుతో వారికి తోచిన ఆర్థిక సహాయం చేయడంతో రూ.17 వేలు జమ చేశారు. ఏరియా వర్క్ షాప్, హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఇంజనీర్స్ బి.శంకర్, టి.అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష, ఖాజా పాషా టర్నర్, సూపర్వైజర్స్, ఉద్యోగులందరి చేతుల మీదుగా జమ చేసిన రూ" 17 వేలు పెళ్లి కూతురు అన్నయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వర్క్ షాప్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఇంతకు ముందు కూడా అనారోగ్య కారణాలతో కుటుంబ పరిస్థితి బాగా లేనందున వారికి కూడా ఆర్థిక సాయం చేసిన వర్క్ షాప్ ఉద్యోగులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులకు, సూపర్వైజర్లకు, నాయకులకు, అధికారులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి

### రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏముల రేవంత్ రెడ్డిని బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాదు లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డి ని కలిసిన వెంకటరెడ్డి రాష్ట్ర రైతాంగానికి వర్షాకాలం పంట పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి ని కలసిన వారిలో భద్రాచలం ఎమ్మెల్యే



తెల్లం వెంకట్రావు,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఉన్నారు.

# సమస్యల శాశ్వత పరిష్కారం చూపేవరకు విశ్రమించను



మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక ద్రుష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని, సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏడిఈ , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, ఉంద్రాతీ రవి, చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, వై ఎస్ గిరి, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు, అమృతరావు, వజ్జ వాసు, వెంకట ముత్యం, గురువేష్, సురేష్, సుధాకర్, ప్రభాకర్, రామకృష్ణ, రామాచారి, కృష్ణ, అజిత్, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి మధు, వివిధ శాఖల డిఈ లు, ఏఈ లు, అధికారులు, స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్యే కోరం

### స్థానిక ఎన్నికల గురించి చర్చ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బుధవారం కలిశారు.ఈ సందర్భంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచేలా కృషి చేయాలని సీఎం చెప్పారు.అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు.కోరం వెంట మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు లో ఉన్నారు.

# ఈ నెల 20 న ఆలయంలో బహిరంగవేలం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని పాత పాల్వంచలో వెలసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 20తేదీన ఉదయం 9.00 గంటల నుండి చింతల చెరువు ఆయకట్టు మాగాణి భూమి సర్వే నెం. 52, 69 మింబుమలె 2.30 ఎకరములు గల దానిని వర్షకాలం పంట సేద్యము చేసుకొనుటకు బహిరంగవేలము ద్వారా నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలియచేశారు.ఆసక్తి గల రైతులు వేలంపాటలో పాల్గొనుటకు ముందుగా రూ. 5000/- లు డిపాజిట్టుగా చెల్లించి తదుపరి పాటలో పాల్గొనవలెను. పై కార్యక్రమము దేవస్థానంలో నిర్వహించబడునని తెలిపారు.

# స్కౌట్ డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్‌గా గద్దల రమేష్

### ఉత్తర్వులు జారీ చేసిన ఎస్‌జీఓ కమీషనర్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని దంతెలబోరా గ్రామానికి చెందిన గద్దల రమేష్‌ను భద్రాద్రి కొత్తగూడెం స్కౌట్ డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్‌గా నియమిస్తూ బుధవారం నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ విషయాన్ని తెలంగాణ స్టేట్ స్కౌట్ ఆర్గనైజింగ్ కమిషనర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వాసి ఎస్‌జీఓ కమీషనర్‌గా నియమింపబడినందుకు గద్దల రమేష్ కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
గురువారం 19, జూన్, 2025

# సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం తగదు : ఆదివాసి సంఘాల జేఏసీ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బంగారు స్వామి గుంపు సర్వేనెంబర్ 444/1/106 లో ఉన్న 4 ఎకరాల ఆదివాసి పట్టా భూములను గిరిజనేతరుడైన బొప్పన ధనుంజయరావు పోలీసు వారికి అక్రమ పిర్యాదుల్తో ఆదివాసుల భూములను లాక్కునే ప్రయత్నాన్ని వారికి సివిల్ వివాదాల్లో సహకరిస్తున్న పాల్వంచ పోలీసులకు జోక్యం తగదని ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర స్పష్టం చేశారు. బుధవారం కంది పంట సాగులో ఉన్న ఆదివాసి పట్టా భూములను రైతులతో కలిసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల్వంచ మండల పరిధిలోని సర్వే నెంబర్ 444 ఏజెన్సీ ప్రాంతం 1/70 చట్టం పరిధిలో ఉన్నాయని పాల్వంచ పోలీసులు వారు తెలుసుకోవాలన్నారు.ఇటీవల గౌరవ హైకోర్టు సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు ఉన్నప్పటికీ గిరిజనేతర్ల అత్యుత్సాహంతో పోలీసులు చరవాణి ద్వారా ఆదివాసిలను బెదిరిస్తున్నన్నారని ఆరోపించారు. 444 సర్వే నెంబర్లో అన్యాక్రాంతమైన పట్టా భూములను తాము స్వాధీనం చేసుకొని ఆదివాసి పట్టా వారసులకు పంపిణీ చేస్తామన్నారు. తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి అక్రమంగా భూమిని కబ్జా చేసుటకు ప్రయత్నం చేస్తున్న గిరిజనేతరుడైన బొప్పన ధనుంజయరావు పై క్రిమినల్ కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వెంటనే జిల్లా పోలీస్ ఎస్పీ నమోదు చేయాలని, ఆదివాసి పట్టాభూములకు ఎస్పీ రక్షణ కల్పించాలని ఆదివాసి సంఘాల జేఏసీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు ఎలకమ్ రామకృష్ణ, జిల్లా నాయకులు పడిగ ప్రశాంత్,వాసం అంజిబాబు మరియు మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు జానకిరామ్ ఆదివాసి పట్టాదారుల వారసులు కొడెం ఆదినారాయణ, కొడెం బాబు, సుజాత,శేఖర్, సూర్యం, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ రాష్ట్ర మహాసభల ప్రచారం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 21, 22,లలో నిజామాబాదులో జరిగే టీయుసిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని బుధవారం మున్సిపల్ కార్యాలయం సీతారామ టాకీస్ వాటర్ సప్లై విభాగంలోని మస్టర్ అడ్డాల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, వాటర్ సప్లై యూనియన్ అధ్యక్షులు డి మహేష్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ శాఖకు మంత్రి లేకుండా చేయడం బాధాకరమన్నారు. మున్సిపల్ కార్మికుల చెప్పుకునేందుకు ఈ రాష్ట్రంలో ఎవరిని కలవాలో అర్థం కావడం లేదన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కంటే మెరుగైన ప్రజా పాలన అందిస్తామని ప్రజలను ఓట్లు వేయమని 420 హామీలు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ప్రభుత్వమే ఇచ్చే విధంగా చూడాలని వారు కోరారు. నిజామాబాదులో జరుగు రాష్ట్ర మహాసభను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, భారతి కుమార్ బోయపోతుల వెంకన్న ఉమా, సదా ఫయాజ్ నరసింహారావు బాలాజీ నందు ఎల్లాబాయి, రాములు శంకర్ నాగరాజు, సంజు సంపత్ బాజీ రాకమ్ రవి బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న సిపిఐ పట్టణ మహాసభను జయప్రదం చేయాలి




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 29న ఇల్లందు 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించ తలపెట్టిన సిపిఐ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిర్యాల రంగయ్య, కే సారయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని విఠల్ రావు భవన్ లో బుధవారం ఏర్పాటైన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఐ పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను చర్చించి తగు సూచనలు,సలహాలు అందించారు. ఇటీవల కాలంలో అమరులైన సిపిఐ నాయకులకు, ఆపరేషన్ కగార్ లో మృతి చెందిన మావోయిస్టులకు సంతాపం వ్యక్తం చేశారు. అధికార పార్టీతో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడతామని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ ముఖ్యపాత్ర పోషించిందనీ గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల పక్షాన, కార్మిక కర్షక సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పేదల పక్షాన ఇండ్ల స్థలాలు, భూ పోరాటాలు నిర్వహించాలని, నిరుపేదలకు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 29న జరిగే పట్టణ మహాసభకు సిపిఐ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాగాని హరీష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, బొల్లి కొమరయ్య, సదానందం, సిపిఐ మహిళ నాయకురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి : ఐటీడీఏ పిఓ బి రాహుల్



**బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్)–** గిరిజన సంక్షేమ శాఖ గురుకులం కళాశాలలు ప్రారంభమైనందున విద్యార్థులు ఎవరు డ్రాప్ అవుట్ కాకుండా అందరూ కళాశాలలకు వచ్చే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ లోని గురుకుల బాలుర కళాశాలను ఆయ సందర్శించారు. కళాశాలలోని తరగతి గదులు డార్మెటరీ వంట రూములు పరిసరాలు స్టోర్ రూములు పరిశీలించి విద్యార్థులతో కళాశాలలో వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రారంభమైనందున విద్యార్థులు ఎవరు? ఆప్షన్ కాకుండా అందరూ కళాశాలలో చేరే విధంగా ప్రిన్సిపల్ బాధ్యత వహించాలని, కొత్త మెనూ ప్రకారం విద్యార్థులందరికీ సమయానుకూలంగా పౌష్టికరమైన ఆహారం అందించాలని, విద్యార్థులు ఎటువంటి చెడు అలవాటులు పడకుండా సంబంధిత ప్రిన్సిపాల్ లు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండి వారికి సలహాలు సూచనలు ఇస్తూ ఉండాలన్నారు. రూ 12 లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ క్రీడా మెటీరియల్ అందించినందున విద్యార్థులు వారికి ఇష్టమైన క్రీడలలో ఆడుకునేలా తర్ఫీదు ఇచ్చి తప్పనిసరిగా ప్రతిరోజు క్రీడలకు సంబంధించిన సమయము కేటాయించాలన్నారు. ఇన్ని రోజులు వారి ఊరి వాతావరణానికి అలవాటు పడి కళాశాలకు వచ్చినందున విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు సూచనలు సలహాలు విద్యార్థులు పాటించి చదువు పట్ల అశ్రద్ధ చేయకుండా బాగా చదువుకొని అత్యుత్తమ మార్కులతో పాస్ కావడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకొని భవిష్యత్తులో మీరు ఏమి కావాలని అనుకుంటున్నారో సాధించేవరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళను కొట్టిన వారిపై చర్య తీసుకోవాలి

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఖమ్మం జిల్లా పింజరమడుగు గ్రామంలో నివసిస్తున్న దళిత మహిళపై దాడి జరిగిన కేసులో నిందితులను అరెస్టు చేయాలని మాల మహానాడు డిమాండ్ చేసింది. మా నాన్నను ఎందుకు కొట్టారని కాంగ్రెస్ నాయకుల్ని నిలదీయడంతో దళిత మహిళలపై దాడికి పాల్పడ్డారని, అంతేకాకుండా ఈ దాడిలో ప్రత్యక్షంగా పరోక్షంగ సహకరించిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయాలనీ, ఇటువంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా పోలీస్ వారు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళ అని చూడకుండా అసభ్య పదజాలంతో కులం పేరుతో దూషిస్తూ, కర్రలతో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలనీ, దాడి చేస్తున్న సమయంలో వారి నుండి తప్పించుకొని పరిగెడుతున్న మహిళలను వెంబడించి మరీ దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రా సెట్ కేసు నమోదు చేయాలని జాతీయ మాల మహానాడు ఇల్లందు డివిజన్ అధ్యక్షులు కాలపుల్లయ్య పట్టణ అధ్యక్షులు వేమురీ సాల్మన్ రాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్బూరి సునీల్, ఉపాధ్యక్షులు మలిపెద్ది కమల్, మంద శ్యామ్, బుల్లెద్దు రవితేజ, మేడిపల్లి బాబురావు, పీజే సుందరం, సంత ప్రవీణ్, పిల్లి బాబురావు,గుర్రం బిక్షపతి, తదితరులు డిమాండ్ చేశారు.

# మోడీ నాయకత్వంలో అభివృద్ధిలో భారతదేశం ముందడుగు



## బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

## బిజెపి పార్టీ మండల స్థాయి సమావేశం

**చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రాంనగర్ లో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బలగం శ్రీధర్ అధ్యక్షతన బిజెపి మండల స్థాయి సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి వారు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో 11 సంవత్సరాల పరిపాలనలో భారతదేశం ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు. అలానే మోడీ పరిపాలనలో నిరంతరం శ్రమిస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తూ అనేక సంస్కరణలు, సంక్షేమ పథకాలను, దేశాన్ని అభివృద్ధి పదంలో ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచం గుర్తించేలా తెలియజేసిన వ్యక్తి మోడీని అని తెలిపారు.మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈసమావేశంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ స్థలం క్రైస్తవులది కాదు... మాదే

## ఆటో డ్రైవర్ సలీం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక కొత్త బస్టాండ్ నుండి సత్యనారాయణపురం వెళ్లే దారిలో గల ఎకరంన్నర భూమి తమదేనని, క్రైస్తవులు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని సలీం, ఆయన మేనమామ, కుటుంబీకులు ఆరోపించారు. బుధవారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ స్థలానికి సంబంధించిన దస్తావేజులు ఉన్నాయని, క్రైస్తవులకు స్థలానికి సంబంధించినఏమైనా కాగితాలు ఉంటే చట్టపరంగా సాధించుకోవచ్చునని అన్నారు. 1969 నుండి తన తల్లి పేరుమీద ఈ స్థలం ఉన్నదని, ఇంతకుముందు అమ్మమ్మ ఈ స్థలాన్ని తన తల్లికి రాసి ఇచ్చిందని సలీం పేర్కొన్నారు. తాను సామాన్య ఆటో డ్రైవర్ నని, ఆటోలు నడవక తన భార్య,ముగ్గురు పిల్లలను సాదుకోవడం చాలా కష్టంగా ఉందని, అందుకోసమే తన తల్లి సంపాదించిన ఈ స్థలాన్ని చదును చేసుకుని పంట పండించుకుందామని చుట్టూ ప్రహరీ నిర్మించినట్లు ఆయన తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా సమాధులు నిర్మిస్తున్న క్రైస్తవులకు ఎన్నోసార్లు తమ కుటుంబ సభ్యులు చెప్పిన వినిపించుకోకుండా సమాధులను కట్టుకుంటూనే ఉన్నారని అన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ వచ్చి ఈ స్థలాన్ని పరిశీలించి అందులో పది గంటల స్థలాన్ని సమాధులకు కేటాయించవలసిందిగా సలహా ఇచ్చారని, వారి ఆదేశాల మేరకు 10 గుంటల స్థలాన్ని చూపించినప్పటికీ అందులో సమాధులను కట్టకుండా తన భూమి మీదికి వచ్చి మానసికంగా వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు.

సూర్య
www.suryaa.com
గురువారం 19, జూన్, 2025

# పాల్వంచ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సు

### పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** మండలం పరిధిలోని నాగారం,కేశవాపురం గ్రామాలలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. బుధవారం నాగారం లో జరిగిన సదస్సులో తాసిల్దార్ ధారా ప్రసాద్ తో కలిసి రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు విధానాన్ని కొత్వాల పరిశీలించారు రైతుల సందేహాలకు జవాబు చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధారా ప్రసాద్, ఆర్ఐ లు రవికుమార్ రెడ్డి, సిహెచ్ నలిన్ కుమార్, డి టి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ చైర్మన్ బరిపాటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగులమందు తాగి యువకుని ఆత్మహత్య



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని స్టేషన్ తడికలపూడి గ్రామంలో ఓ యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం జరిగింది. టేకులపల్లి పోలీసుల కథనం ప్రకారం.. స్టేషన్ తడికలపూడికి చెందిన గుగులోత్ భద్రు కుమారుడు గుగులోత్ తరుణ్ (20) 10 ఏళ్ల క్రితం ఇంటి పై నుండి కింద పడడంతో తలకు బలపైన గాయం తగలడం వలన అప్పుడప్పుడు మతిస్థిమితం లేనివాడుగా పవర్తిస్తుంటాడు. ఈ నెల 16 న మతిస్థిమితం లేమితో ఇంట్లో ఎవరు లేని సమయమున ఇంట్లో మిగిలి ఉన్న పురుగుల మందు తాగి కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపాడు. వెంటనే కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చందాడని, తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

# మాజీ మంత్రి పువ్వాడ, మాజీ ఎంపీ నామాలను ఆహ్వానించిన కొట్టి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** తన మనవడు, మనుమరాలు నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు రావలసిందిగా కోరుతూ బి.ఆర్.ఎస్ నాయకుడు కొట్టి వెంకటేశ్వర రావు హైదరాబాద్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఆహ్వానించారు.కొట్టి నవీన్ –దేవీ దంపతుల కుమారుడు ప్రద్యున్,ప్రజక్త నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక ఈనెల 22వతేదీ ఆదివారం ఉదయం 11గంటలకు కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి లోగల ఎస్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో జరుగుతుంది.ఈ వేడుకకు హాజరు కావలసిందిగా కోరుతూ వెంకటేశ్వర రావు హైదరాబాద్లో వారి నివాసాల్లో కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన వెంట మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్,ప్రముఖ న్యాయవాది అనుదీప్ లు ఉన్నారు.

# పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** వందరోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సమావేశ మందిరంలో పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ముందుగా మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, మున్సిపల్ మేనేజర్ అంకుషావలిలు మాట్లాడుతూ తడి,పొడి చెత్తలను వేరు చేయుట గురించి, హోం కంపోస్టింగ్ నిషేధిత ప్లాస్టిక్ వాడకుండా మొదలగు అంశాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం సాధారణ అంశాల మీద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఐటీడీఏ పీవో బి రాహుల్





**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే గిరిజన కుటుంబాల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా కలిసి ధర్తీ ఆభా యోజన అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధర్తీ ఆభా యోజన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఐటీడీఏ పీవో రాహుల్ను గ్రామస్తులు గిరిజన సాంప్రదాయ ప్రకారము ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దర్తి ఆబా యోజన గ్రామ సభకు వచ్చిన గిరిజనులకు గ్రామ సభలో అధికారులు చేపడుతున్న కార్యాచరణ మరియు గిరిజనులకు అందిస్తున్న వివిధ రకాల కార్డుల గురించి ఆయన వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం కొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల సౌకర్యార్థం ధర్తీ ఆభా యోజన అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ఏరియాలో 130 గ్రామపంచాయతీలను సెలెక్ట్ చేయడం జరిగిందని, ఆగ్రామపంచాయతీలలో కృష్ణ సాగర్ కూడా ఉందని, అందుకు గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే తప్పనిసరిగా ప్రతి మనిషికి గుర్తింపు కార్డు అనేది తప్పనిసరి అని, అటువంటి గుర్తింపు కార్డులను అధికారులే వచ్చి మీ గ్రామస్తుల సమక్షంలో మీకు కావాల్సిన కార్డులు అందజేయడం జరుగుతుందని, ప్రతి మనిషికి తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల దృవీకరణ కార్డు, వాటర్ గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ఆయుష్మాన్ భారత్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, జన్ధన్ కార్డులు, ఎన్ఆర్ఈజీఎస్ మొదలగునవి అర్హులైన ప్రతి గిరిజనులకు అందిస్తారని, వీటి వలన ప్రభుత్వం నుంచి రావలసిన ఏ పథకాలైన సులభంగా మనము తీసుకోవచ్చునని అన్నారు. ఇటువంటి కార్డులు తీసుకోవాలంటే మనము తప్పనిసరి మీ సేవ సెంటర్కు నెట్ సెంటర్ కి వెళ్లి ఇబ్బందులు పడే వాళ్ళమని అటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్డులు జారీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేసినందున ప్రతి ఒక్క గిరిజన కుటుంబాలు పేర్లు నమోదు చేసుకొని మీకు కావలసిన కార్డులు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు కుటుంభంలోని ఏ ఒక్కరిని మిస్ చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా వారికి కావలసిన కార్డులు రిజిస్ట్రేషన్ చేసి అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ బాలయ్య, ఎంఏఓ కృష్ణయ్య, డాక్టర్ లక్ష్మి,ఏవో శంకర్, ఏపీవో విజయలక్ష్మి, ఆర్ఐ నరసింహులు, ఏపీఎం నాగార్జున, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్, మీసేవ నిర్వాహకులు నాగేశ్వరరావు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు సహకరిస్తే చర్యలు తప్పవు







### జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి నరేందర్

### దామరతోగులో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

### ఆదివాసీ ప్రజలకు దోమతెరలను పంపిణీ చేసిన గుండాల పోలీసులు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** అసాంఘిక శక్తులకు సహకరిస్తే చర్యలు తప్పవని, ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి నరేందర్ సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు బుధవారం గుండాల మండలంలోని దామెరతోగు గ్రామంలో నేతకాని గుంపులో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని, ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలన్నారు. అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని, మావోయిస్టులవి కాలం చెల్లిన సిద్ధాంతాలని అన్నారు. ఇల్లందు డిఎస్పి చంద్రభాను మాట్లాడుతూ యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని, అసాంఘీక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసులు, జైలు పాలు కావద్దని సూచించారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, డిఎస్పి చంద్రబాను తమ చేతుల మీదుగా అక్కడ నివసించే ప్రజలకు 50 దోమ తెరలను పంపిణీ చేశారు. పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంచారు. మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. దోమతెరల పంపిణీకి సహకరించిన ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ మెంబర్ పాషా ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, ఎస్సై రవూఫ్, గుండాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫౌండేషనల్ లిటరసీ అండ్ నుమరాసీ ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ కర్రీక్యూలుమ్ ప్రారంభోత్సవం



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బీక్ తండా, సంఘం పాఠశాలలో ఈ 2025–26 విద్యా సంవత్సరం ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కర్రీక్యూలుమ్ మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్ మూర్తి, జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ ఏ.నాగ రాజశేఖర్ బుధవారం ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏఐ కర్రీక్యూలుమ్ మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు ప్రవేశ పెట్టడం జరిగింది. విద్యార్థులు స్వయం అభ్యసనకు ఉపయోగపడుతుంది. కృత్రిమ మేధా ద్వారా తెలుగు, గణితం, ఆంగ్లము విద్యార్థులు స్వయంగా నేర్చుకోవడం జరుగుతుంది. ఒక స్థాయి పూర్తయిన తర్వాత మరొక స్థాయికి వెళ్ళటం జరుగుతూ ఉంటుంది. అదేవిధంగా తక్కువ ఎన్రోల్మెంట్ ఉన్నటువంటి పాఠశాలను ఎన్రోల్మెంట్ పెంచుటకు దోహదపడుతుంది. ఏఎంఓ నాగ రాజశేఖర్ విద్యార్థులచే తెలుగు ఇంగ్లీష్ గణితం ప్రారంభ పరీక్ష ట్యాబ్లో నిర్వహించి లర్నింగ్ లెవెల్స్ ను ఎలా సాధించాలో విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఏఐ కర్రీక్యూలుమ్ ప్రారంభోత్సవం విద్యార్థులకు చాలా ఉల్లాసంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజ, ఆశ్లేష, పాల్గొన్నారు.

# ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నాం...



**-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**-గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన ఆర్టీసీ రూట్ లను ప్రతిపాదించాలి**
**-మహిళల ఉచిత బస్సు ప్రయాణం కొరకు ఆర్టీసీకు 6210 కోట్ల చెల్లింపు**
**-మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన నూతన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం.**






**ఖమ్మం బ్యూరో/ మధిర, సూర్య మేజర్ న్యూస్ జూన్ -18:**
ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు. ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందని అన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనని అన్నారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఆర్టీసీ బస్సులలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 6210 కోట్ల రూపాయలను మహిళల బదులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా మధిర పట్టణంలో ఆధునిక వసతులతో బస్టాండ్ నిర్మించేందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రికు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. డీజిల్ తో నడిచే బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు క్రమ పద్ధతిలో ప్రభుత్వం మారుతుందని, మహిళా సంఘాల ద్వారా 600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు అప్పగించి వారి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మధిర పట్టణంలో భవిష్యత్తులో అవసరమైన నూతన బస్సులను ఇక్కడి డ్వాక్రా సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన బస్సు రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు.ఆర్టీసీ బస్సు స్టాండ్ లలో రూఫ్ టాప్ పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మధిర పట్టణంలో బస్టాండ్ రికార్డు సమయంలో పూర్తి చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. కార్యక్రమంలో రవాణ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1987 లో 4 బస్సులతో ప్రారంభమైన మధిర బస్ స్టాండ్ నేడు 70 బస్సుల స్థాయికి చేరిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. గత పాలకుల హయాంలో నూతన బస్సు కొనకుండా, ఆర్.టి.సి. ఆర్థికంగా చాలా నష్టపోయిందని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు మరోసారి డిమాండ్ పెరిగిందని, నూతన బస్సులు మహిళా సంఘాల ద్వారా కోనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెల దాదాపు 300 కోట్ల రూపాయలు ఆర్టిసికు మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం చెల్లిస్తున్నదని అన్నారు. ఆర్టీసీలో నూతన బస్సులు కొనుగోలు చేయడమే కాకుండా బస్టాండ్ వంటి సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి కార్మికుల కృషి ఫలితంగా ప్రతిరోజు లక్షల మంది గమ్యస్థానం చేరుకుంటున్నారని, ఖమ్మం జిల్లాలో రోజూ రెండు లక్షలకు పైగా ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారని, వీరిలో లక్షా 32 వేల మంది మహిళలు ఉంటారని అన్నారు. గ్రామీణ ప్రజలకు లైఫ్ లైన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అని, మధిర పట్టణంలో 10 ప్లాట్ ఫాం, వెయిటింగ్ రూమ్, టాయిలెట్స్ వంటి ఇతర సదుపాయాలతో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.అనంతరం డిప్యూటి సీఎం, మంత్రులు బస్సులను ప్రారంభించి ప్రయాణికుల సీట్లలో కూర్చొనీ కొద్ది దూరం ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, కరీంనగర్ జోన్ టిజిఎస్ ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, ఆర్టీసీ ఇంజనీరింగ్ అసెట్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరుకుపల్లి వెంకన్న, ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ అజ్మీరా సరిరాం, ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజనీర్ జోగు భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# మెరుగైన విద్యుత్ సేవలకు ఆర్టీఎఫ్ఎంఎస్, ఎఫ్పిఐ వ్యవస్థలు




**-విద్యుత్ సరఫరా ట్రిప్పును త్వరగా గుర్తించి, వెను వెంటనే మరమ్మత్తులు**
**-విద్యుత్ సంస్థల్లో ఆధునిక టెక్నాలజీ వినియోగం.. రాష్ట్ర విద్యుత్ చరిత్రలో కీలక ఘట్టం**
**- జానకకీపురం సబ్ స్టేషన్ లో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు సరఫరా, అంతరాయం ఏర్పడితే వేను వెంటనే గుర్తించి మరమ్మతులు చేసేందుకు రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం, ఫాల్ట్ పాస్ ఏజ్ ఇండికేటర్స్ లు ఎంతో ఉపయోగపడతాయని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం బోనకల్ మండలం జానకీపురం సబ్ స్టేషన్ లో ఆర్టీఎఫ్ఎంఎస్, ఎఫ్పిఐ వ్యవస్థలను మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానాన్ని ఎన్పీడీసీల్, ఎస్పీడీసీఎల్ రెండు సంస్థల పరిధిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయిందో కంప్యూటర్ ద్వారా గుర్తిస్తారన్నారు. అట్టి విద్యుత్తు సంస్థల కార్యాలయాల్లోని డాష్ బోర్డు ద్వారా కూడా రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సమస్య ఏర్పడినా గుర్తించే అవకాశం ఈ ఆధునిక వ్యవస్థల ద్వారా వీలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం అనేది సబ్ స్టేషన్లలోని ఫీడర్ల పర్యవేక్షణ, నియంత్రణ, రక్షణ మరియు రియల్ టైం ప్రాతిపదికన సమాచారాన్ని తీసుకోవడానికి ఉప యోగపడుతుందని తెలిపారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన ప్రతి సమాచారం కం ప్యూటర్ ఆధారితంగా నమోదు అవుతు oదన్నారు. ఈ వ్యవస్థ విని యోగ దాంలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా ఎక్కడైనా విద్యుత్ సరఫరా లో సమస్య ఏర్పడితే విద్యుత్ సిబ్బంది వెంటనే ప్రతిస్పందించేందుకు సహకరిస్తుందన్నారు.




మొదట రాష్ట్రంలోని 100 సబ్ స్టేషన్లలో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇకపోతే మరో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఫాల్ట్ పాసెజ్ ఇండికేటర్ అనేది విద్యుత్తు సరఫరా లో సమస్యను అతి త్వరగా గుర్తించడానికి, ఏ ప్రాంతంలో సమస్య ఏర్పడిందో తెలుసుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని గుర్తించే సమయం గననీయంగా తగ్గుతుందని తెలిపారు. విశ్వసనీయతను మెరుగుపరచడానికి, విద్యుత్ సరఫరాను అతి త్వరగా పునరుద్ధ రించడంలో సహాయపడుతుందని తెలిపారు. మొదటి దశలో 25 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవైన 33కెవి మరియు 11 కెవి ఫీడర్లలో లోపాలను త్వరగా గుర్తించి సరఫరాను పునరుద్ధరించడానికి 1000 ఎఫ్ పి ఐ లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర విత్తన సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్, భూక్య భద్రునాయక్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

**- ఏఐవైఎఫ్ నాయకులు గనపరపు ఉపేందర్, మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి డిమాండ్**

**- ఈ నెల 23న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ ముట్టడి**

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఛత్తీస్ గఢ్ లో మావో యిస్టులు, అమాయక గిరిజనులపై క్రూర దాడులు జరిపి భయానక నరమేధాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని, ఈ నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్, పాలేరు నియోజకవర్గ కార్య దర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో ఏఐవైఎఫ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని.... అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని విమర్శించారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం జరిపిన క్రూర మావోయిస్టుల హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాత విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్లను చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డెడ్లైన్ విధించి మావోయిస్టులు, ఆ సంస్థలను అంతం చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య అజెండాను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నట్లు ఆరోపించారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యగా పరిగణించి మావోయి స్టులతో చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. అంతేకానీ శాంతిభద్రతల సమస్యగా చూపుతూ నర మేధాన్ని చేయడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమి ంచాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివా సీలను చంపుతున్నారని విమర్శించారు. సంపదను బడాబాబులకు ఎలా కట్టబెట్టాలన్నదే మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మావోయిస్టులను సాకుగా చూపి దాడులు చేస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే




మావోయిస్టులతో చర్చలెం దుకు జరపడం లేదని ప్రశ్నించారు. చర్చలు జరపకుండా వారిని చంపడం ఫాసిస్టు ప్రభుత్వ లక్షణమని విమర్శి ంచారు. ఉగ్రవాదుల సమస్య పరిష్కా రానికి పాకిస్తాన్తో సంప్రదింపులు జరుపుతున్న మోడీ ప్రభుత్వం రాజకీయ సమస్య పరిష్కారానికి మావోయిస్టులతో చర్చలె ందుకు జరపడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కా రం కాకుంటే మావోయిస్టులు కాకుంటే మరో రూపంలో ప్రతిఘటన వస్తుందన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవడం కోసం ప్రజలు ముందుకొ స్తారని చెప్పారు. అందుకే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 23న అడవుల్లోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టే "ఆపరేషన్ కగార్"ను ఆపాలని, ఆదివాసీలపై దమనకాండను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి ఏఐవైఎఫ్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా పెనుగొండ ఉపేందర్ రావు సరిత దంపతుల వివాహ వార్షికోత్సవం

**-నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ వితరణ**

**వైరాసూర్యామేజర్ న్యూస్:ః**

వైరా లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ వైభవం ఆధ్వర్యంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు సరిత దంపతుల పెళ్లిరోజు వేడుకలు వైరా సాయి మందిరంలో బుధవారం ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కాపామురళీకృష్ణ చేతుల మీదుగా వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన కాంపెల్లి శిరీషకు కుట్టుమిషన్ను సభ్యుల సమక్షంలో అందించారు ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం సహాయం చేయడంలో సభ్యులు ముందుకు రావాలని వారి కుటుంబ పోషణకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు పెళ్లిరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన శిరీష కు కుట్టు మిషన్ అందించటం మంచి సేవా కార్యక్రమని అన్నారు అనంతరం లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య పెనుగొండ ఉపేంద్రరావును ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జివిస్టి




కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు కట్ల సురేష్, గద్దె నీరజ, తాటికొండ రాము, మరియు వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు కార్యదర్శి. గుండేల రవికుమార్, కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, జిల్లా అధికారి గ్రంధి ప్రవీణ్ కుమార్, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు భాస్కరరావు, కోణతం రాజారావు తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# మూతపడ్డ పాఠశాల పునః ప్రారంభం

**- ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యా బోధన**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

మూతపడ్డ ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం పున ప్రారంభించారు. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలో గత సంవత్సరం విద్యార్థులను ప్రైవేట్ స్కూల్ లో చేర్పించడంతో విద్యార్థులు ఎవరూ రాకపోవడంతో పాఠశాలను మూత వేశారు. ఈ విద్యా సంవత్సరంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పదిమందికి పైగా విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు తల్లితండ్రులు సుముకుత వ్యక్తం చేశారు. పెనుబల్లి మండల అభివృద్ధి అధికారి డి. అన్నపూర్ణ, ఖమ్మం జిల్లా సమ్మిలిత విద్య కోఆర్డినేటర్ రాజశేఖర్ మండల విద్యా శాఖ అధికారి సత్యనారాయణరావు రామచంద్ర బంజర గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.



ఇంగ్లీష్ మీడియంలో కూడా విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు జీవ నైపుణ్యాలు అధికంగా ఉంటాయని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, ఉచితంగా పుస్తకాలు, పౌష్టిక ఆహారం విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన విద్య కోసం, జీవ నైపుణ్యాలు కలిగిన విద్య కోసం తల్లిదండ్రులు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంఈఓ సత్యనారాయణ, గ్రామ పెద్దలు చిన్న స్వామి, త్రిమూర్తి శ్రీను, చిట్టి మోదుల కృష్ణయ్య, కాకి నరసింహారావు, తల్లిదండ్రులు, వీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే పార్టీ సిపిఎం పార్టీ - గాయం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



సిపిఎం పార్టీ నిరంతరం పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ అని సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అన్నారు. పెనుబల్లి మండలం బ్రాహ్మల కుంట గ్రామంలో పోడుసాగుదారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం పేదల కష్టాలపై పోరాటం నిర్వహిస్తూ పాలకపక్షా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించే పార్టీ సిపిఎం మాత్రమే అని ఆయన అన్నారు. పోడు సాగుదారులకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. పోడు సాగు చేసుకుంటున్నా రైతులకు తక్షణమే బ్యాంకు రుణాలు ఇవ్వాలని సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని అగ్రికల్చర్ ఏవో కూడా పోడు సాగుదారులతో వ్యవసాయ ఉత్పత్తి రంగాలను పెంచే విధంగా జనరల్ బాడీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు గిరిజనుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. బిజెపి ప్రభుత్వం కేవలం ప్రజల మధ్య విభజన తీసుకొస్తూ తన పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేసే నాయకులను దేశద్రోహులుగా ముద్రవేస్తూ నాయకులను జైలుకు పంపారని గుర్తు చేశారు. కార్మికులను పూర్తిగా వారి హక్కులను కాలరాసే విధంగా లేబర్ కోడ్ బిల్లును తీసుకొచ్చి కనీస వేతనాలు అమలు కార్మిక సంఘం పెట్టుకునే హక్కులను కాలరాస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తడికమల చిరంజీవి, రాజినేని మంగమ్మ, పాపాయమ్మ, నల్లబోతుల భారతి, రోషమ్మ పుల్లమ్మ, గణపతి, కృష్ణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామంలో 1 అండ్ 2 సెంటర్స్ నందు అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం, ఏకరూప దుస్తులు పంపిణీ చేసారు. పిల్లలతో తల్లులతో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శశి సంక్షేమ శాఖ మంత్రి ఆదేశానుసారం బుధవారం కేంద్రంలోని చిన్నారులకు ఎగ్ బిర్యానీ చేసి పెట్టారు.

# నిబంధనల ప్రకారం పకడ్బందీగా గురుకులాల నిర్వహణ...

















**– డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**-గ్రామీణ ప్రాంతాలలో నూతన బస్సు రూట్ సర్వీస్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
**-గురుకులాల్లో మంజూరైన సీట్లను పూర్తి స్థాయిలో నింపాలి**
**-ప్రతి గురుకులంలో తప్పనిసరిగా దోమల మెష్ జాలి ఏర్పాటు చేయాలి,గురుకులాలను రెగ్యులర్ గా ఉన్నతాధికారులు తనిఖీ చేయాలి, -ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖల మంత్రితో కలిసి సమీక్షించిన డిప్యూటీ సిఎం**

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -18:**

ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పక్కాగా గురుకులాలను నిర్వహించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రిపొన్నం ప్రభాకర్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి సమీక్షించారు.గురుకులాల నిర్వహణ, స్టడీ సర్కిల్ పని తీరు, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ పని తీరు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గురుకులాల పాఠశాలల ప్రారంభం నాటికి పిల్లలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేయాలని, దీనికి అవసరమైన నిధులు ముందుగానే విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన వసతులు లేని గురుకులాల భవనాలను అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.గురుకుల పాఠశాలల్లో పిల్లలకు దోమలు కుట్టి ఇబ్బంది పడటానికి వీలు లేదని, ప్రతి గురుకులంలో పూర్తి స్థాయిలో మెష్ జాలీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్స్ లో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. కామన్ డైట్ ప్రోగ్రాం సంబంధించి షెడ్యూల్ తప్పనిసరిగా డిస్ ప్లే చేయాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గురుకులాలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, దీనికి సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. గురుకులాల పరిసరాల్లో పండ్ల మొక్కలను పెద్ద స్థాయిలో పెంచాలని, దీనివల్ల పచ్చదనం పెరగడంతో పాటు విద్యార్థులకు కూడా పౌష్టికాహారం అందుతుందని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో కోటి మొక్కల వరకు పెంచుతున్నామని అన్నారు. ప్రతి మొక్క మీద ప్రభుత్వం కనీసం 300 రూపాయల వరకు ఖర్చు చేస్తుందని, ఒక జిల్లాలో సంవత్సరానికి 300 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సర్వైవల్ పై శ్రద్ధ పెట్టాలని అన్నారు.



గతంలో నాటిన మొక్కలలో ఎన్ని బ్రతికాయో వాస్తవిక రిపోర్ట్ అందించాలని అన్నారు.గురుకులాల భవనాలకు సంబంధించి రెంట్, డైట్ చార్జీల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేస్తుందని, పిల్లలకు నాణ్యమైన విద్య, భోజనం అందేలా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు అందించడంతో పాటు అది సౌకర్యవంతంగా ఉండేలా మనం చర్యలు చేపట్టామని, డిమాండ్ ఉన్న రూట్ లలో అదనపు బస్సులు నడపాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నూతన బస్సు రూట్ లను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే నూతన బస్సులు కొనుగోలు చేసి పంపడం జరుగుతుందని అన్నారు. సమీక్ష లో రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రిపొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గురుకులాలలో చేపట్టిన చర్యలు, గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ, వన మహోత్సవం కార్యక్రమంలో తాటి, ఈత ఖర్జూర మొక్కల పెంపకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గు పర్చాల్సిన అవసరం ఉందని, ఐఐటి, నీట్ వంటి పరిక్షలలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ అందించాలని అన్నారు. పెరిగిన డైట్ చార్జీలు వినియోగిస్తూ ప్రభుత్వం సూచించిన కామన్ డైట్ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని అన్నారు.గురుకులాలో మంజూరైన సీట్లు పూర్తి స్థాయిలో నింపాలని, సొంత భవనాలు లేని గురుకులాలకు అవసరమైన భూమి గుర్తించాలని, ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ యువతకు ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో బీసీ స్టడీ సర్కిల్ నందు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించేలా చూడాలని అన్నారు. హైదరాబాద్ కు రావాల్సిన అవసరం లేకుండా అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, శిక్షణ మన ఖమ్మంలో అందించాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం వన మహోత్సవం కార్యక్రమంలో 81 వేల ఈత మొక్కలు నాటేందుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేయాలని, గీత కార్మికుల సోసైటీ లను వీటిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ చేస్తూ కాలువల వెంబడి, ఖాళీ ఉన్న ప్రభుత్వ స్థలాల్లో వీటిని పెద్ద ఎత్తున పెంచాలని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత నూతన బస్సు సర్వీసుల కోసం డిమాండ్ వస్తుందని,స్థానిక ఎమ్మెల్యేల నుంచి బస్సు సర్వీసుల ప్రతిపాదనలు తీసుకొని అందించాలని, డిమాండ్ కు అనుగుణంగా అదనపు బస్సులను కేటాయిస్తామని, రాబోయే రోజులలో హైదరాబాద్ కు ఎలక్ట్రిక్ బస్సులు వచ్చే నేపథ్యంలో జిల్లాలకు అదనపు బస్సులు అందుతాయని మంత్రి తెలిపారు. నగర పరిధిలో పీఎంఈ స్కీం కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని పరిశీలించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రూరల్ కనెక్టివిటీ బస్సుపై స్టడీ చేసి నూతన రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు.

లాండ్రీ లకు, దోబి ఘాట్, సెలూన్ లకు విద్యుత్ సరఫరా సజావుగా అందాలని అన్నారు. గురుకులాల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్త కళా చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడి - సౌకర్యాల ఒడి

**– కార్పోరేటర్ కన్నం వైష్ణవి**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**







స్థానిక 46వ డివిజన్ పరిధిలో గల జూబ్లిపురా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు దాతల ద్వారా సమకూర్చుకున్న విలువైన సామాగ్రిని జిల్లా విద్యాధికారి సామినేని సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు K.A మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ , అర్బన్ మండల విద్యాధికారి శ్రీమతి శైలజా లక్ష్మి, జిహెచ్ నయా బజార్కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధారాణి గారు, పాఠశాల ఏ ఏపీ సి. చైర్ పర్సన్ స్వప్న ,ఉపాధ్యాయులు భాస్కర్ , హేమ , అంగన్ వాడి టీచర్లు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యతో బాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతున్నదని, ప్రభుత్వ బడులలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని కోరారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి మాట్లాడుతూసర్కార్ బడి సౌకర్యాల ఒడి అని జూబ్లీ పుర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సకల సౌకర్యాలు విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల యందు సన్న బియ్యంతో భోజనంతోపాటు ఏకరూప దుస్తుల పంపిణీ పాఠ్యపుస్తకాలు పంపిణీ పూర్తి చేశారని మరికొద్ది రోజుల్లో మరొక జత ఏకరూప దుస్తులు అందించనున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి వసతులు కావాలన్నా ఏర్పాటు చేసేందుకు ముందు వరుసలో ఉంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలో సాబ్ హాండ్స్ ఫౌండేషన్ ఖమ్మం ప్రతినిధి వడ్లమాని సుబ్రహ్మణ్య శర్మ ద్వారా నోట్ పుస్తకాలు, సరోజ్ వెంచర్స్ బెంగళూరు వారి ద్వారా స్టీల్ ప్లేట్స్ ,గ్లాసెస్ , కొక్కు హేమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆర్వో వాటర్ ప్లాంట్, కీ. శే మంగిపూడి రామకృష్ణగారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రదీప్ కాపీ రైటింగ్ బుక్స్ , కోరుట్ల సుభద్ర టై బెల్ట్ ఐడి కార్డ్స్, సారధినగర్ వాస్తవ్యులు వట్టికూటి ఉమాదేవి విద్యార్థుల సహాయార్థం పాఠశాలకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంను పాఠశాలకు వితరణ చేశారు. అనంతరం కార్పొరేటర్ శ్రీమతి కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు తమ 46 వ డివిజన్ పరిధిలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల ను నడిపిస్తున్నందుకు ఉపాధ్యాయులను మరియు దాతలను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు గ్రామాల్లోని చెరువులకు ఇవ్వాలి

**- నీటిని రైతాంగ భూములకు విడుదల చేయాలి**

**-కాంగ్రెస్ హామీలు,6 గ్యారంటీలను అమలు చెయ్యాలి**

**- మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలోని ప్రతి గ్రామ చెరువులకు సీతారామ ప్రాజెక్టు నీటిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వ్యవసాయ కాలం ప్రారంభమైనందున ప్రతి చెరువుకి పిల్ల కాలువల ద్వారా నీటిని తరలించి పంటలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మితమైన ప్రాజెక్టు నీటిని లింక్ కెనాల్ ద్వారా సాగర్ కెనాల్ కు అనుసంధానం చేసి ఖమ్మం జిల్లాకు నీటిని తరలించడానికి తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు స్వార్థంతో భద్రాద్రి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధుల తీరుతో




భద్రాద్రి జిల్లా రైతాంగం తీవ్ర నీటి కొరత ఏర్పడి నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చెయ్యాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పరాభవం తప్పదని హెచ్చరించారు. అనంతరం సిపిఎం పార్టీ జూలూరుపాడు కమిటీ నూతన సభ్యులు గా బోడా అభిమిత్ర, ధరావత్ రమేష్ ను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్,వలమల చందర్ రావు, పదం సుగుణ, గడిదేసి కనకరత్నం,ఊడల వెంకటేశ్వర్లు, రెడ్డిబొయిన గోవింద్, మాలోత్ రాములు, జల్లిక రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను

**:-సత్కరించిన టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో సమావేశమైన కట్ల రంగారావు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు బుధవారం ఉదయం వారి నివాసం లో సమావేశమయ్యారు. ముందుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావు కి అవకాశం కల్పించినందుకు డిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావుకు అవకాశం కల్పించడం సరైన నిర్ణయమని గత 30 సంవత్సరాలుగా పార్టీ కోసం ఎంతో కృషి చేస్తున్నారని గతంలో ఇరువురు ఎన్.ఎస్.యు.ఐ.యువజన కాంగ్రెస్ లో పనిచేసిన అనుభవాలు పంచుకున్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో మెజార్టీ స్థానాల్లో పార్టీ విజయం సాధించిన ందుకు కృషి చేయాలని ఆయన రంగారావుకు తెలియజేశారు.

# సుబ్బారావు మృతి బిజెపి పార్టీకి తీరని లోటు

**-హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-**



భద్రాచలం పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మారేమళ్ళ సుబ్బారావు మరణ వార్త తెలుసుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపాన్ని తెలియజేశారు. బిజెపి పార్టీ లో సుబ్బారావు అంకితభావంతో పనిచేసేవారని ఇటువంటి మంచి నాయకుడుమన మధ్య లేకపోవడం ఎంతో బాధా కరమని అయన అన్నారు.ఈ నేపథ్యంలో అయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు .మారె మల్ల సుబ్బారావు జనసంఘ్ కాలం నుండి సిద్ధాంత నిబద్ధతతో పనిచేసిన నాయకులని,ఎమర్జెన్సీ సమ యంలో జైలు జీవితం గడిపి, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఆయన కొనియాడారు. సుబ్బారావు మరణ వార్త నన్నెం తగానో దిగ్భ్రం తానికి గురిచేసిందని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, ముఖ్య ంగా భద్రాచలం ప్రాంత ప్రజలకు ఇది తీరని లోటు గా ఆయన పేర్కొ న్నారు. పార్టీలో నా చిన్నతనములో నుంచే ఆయనతో ఉన్న సాన్నిహిత్యం, మార్గదర్శనం నాకు ఎప్పటికీ గుర్తుం డిపోతుంది," అని గవర్నర్ గుర్తుచేశారు.మృతి చెందిన సుబ్బారావు పవిత్ర ఆత్మకు



శాంతి చేకూ రాలని భగవంతుని కోరారు. ధైర్యాన్ని, శాంతిని వారి కుటుంబానికి భగవంతుడు ప్రసాది ంచాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమాన్నికి బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడద ✓వోలు నాగబాబు, బీజేపీ సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్ రావు, ఆవుల సుబ్బారావు, పీసీ కేశవ్, చెల్లుబోయిన వెంకన్న, బోడ సత్యనారాయణ, పాండురంగాచారి, బూర్గంపాడు మండల అధ్యక్షులు సాయి శ్రీనివాస్, పాల్వంచ గిరిజన మోర్చా నాయ కులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్ రన్ ప్రారంభిన ఎమ్మెల్యే..

**-షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులకు శంకుస్థాపన ఎమ్మెల్యే,**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**



పాల్వంచ శ్రీనివాస్ కాలనీ, మినీ స్టేడియం లో ఒలంపిక్ రన్ లో భాగంగా జెండా ఊపి ఒలంపిక్ రన్ ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. అనంతరం రూ 70 లక్షల వ్యయంతో నూతనంగా మూడు షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులకు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో డి వై అండ్ ఎస్ ఓ పరంధామా రెడ్డి, కొత్వాల శ్రీనివాసరావు , టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతరాములు, ఒలంపిక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ మహిధర్, వైస్ ప్రెసిడెంట్లు వై వెంకటేశ్వర్లు, మొగిలి జాయింట్ సెక్రటరీలు ఆదినారాయణ , శ్రీధర్ ,ట్రెజరర్ కాశి హుస్సేన్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆర్ ఐ

**- ఖమ్మం రూరల్ ఆర్ ఐ- ప్రసాద్..**

**- దివ్యాంగులతో కలిసి పుట్టినరోజు వేడుకలు.**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**





బుధవారం ఖమ్మం రూరల్ మండలం రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్ జన్మదిన సందర్భంగా ఆయన స్థానిక పెద్దతం డాలోని మోపి అనాధ మరియు మానసిక వికలాంగుల కేంద్రాన్ని దర్శి ంచి అక్కడ పిల్లలకు మరియు మానసిక వికలాంగులకు వృద్ధులకు వారి యొక్క అవసరాల కోసం నిత్య వసర వస్తువులను సుమారు పదివేల రూపా యల వస్తువులను వితరణ నిరాడంబ రతను చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోపి మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకులు మాట్లాడుతూ తమకు ఈ విధమైన వితరణలే ఇక్కడి పిల్లలకు నిత్యం భోజన సదుపాయం మరియు ఇతర అవసరాలు తీరుస్తున్నాయని చెబుతూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వితరణకు వారు చాలా సంతోషించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బ ంది, మరియు పెద్దతండ, మద్దులపల్లి నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారులు అరెస్ట్....

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్**



:ఖమ్మం రూరల్ లొ ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయి తీసుకువచ్చి ఖమ్మంలో విక్రయిస్తున్న గంజాయి ముఠా సభ్యులను బుధవారం ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు చకచక్యంగా పట్టుకున్నారు.ఎన్ఫోర్స్మెంట్ సిఐ సంకర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం...ఖమ్మం లోని కరుణగిరి వద్ద గల టీఎన్జీవోస్ కాలనీకి చెందిన రవితేజ,పాకబండ బజారు చెందిన షేక్ జిలాన్ సైఫ్,సంభాని నగర్ కు చెందిన షేక్ మహమ్మద్ పాషా, తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన గోపి,శ్రీకాంత్,సందీప్ అనే ఆరుగురు కలిసి రెండు ద్విచక్ర వాహనాల మీద ఒడిశా రాష్ట్రంలోని మల్కానగిరి లోని గంజాయి తీసుకు వచ్చి కరుణగిరి బైపాస్ రోడ్డు ప్రాంతంలో పలువురికి విక్రయిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు.పట్టుకున్న గంజాయి విలువ సుమారు యాభై వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.పట్టుకున్న విక్రయదారులను రిమాండ్ చేసి (సందీప్ పరారీలో ఉన్నాడు) నాలుగు ద్విచక్ర వాహనాలు,ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీహరి రావు,సిబ్బంది కరీం,బాలు,సుధీర్, వెంకటేష్,వెన్ను హనుమంతరావు,విజయ్,హరీష్,వీరబాబు ఉన్నారు.

# ప్రమాదవశాత్తు చెక్ డ్యాంలో పడి

# చంగల చిన్న వెంకయ్య మృతి

**-పార్థివదేహానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**





మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెం దిన చంగల చిన్న వెంకయ్య ప్రమాదవశాత్తు చెక్ డ్యాం లో పడి మృతి చెందాడు. బహిర్భూమికి వెళ్లిన వెంకయ్య కు ఫిట్స్ రావడంతొ వెంగన్న పాలెం గ్రామ వైకుంఠధామం వద్ద చెక్ డ్యాం లొ పడి మరణించాడని కుటింబికులు, స్థానికులు తెలిపారు. చెంగల చిన్న వెం కయ్య మరణించిన విషయం తెలిసిన పలువురు ప్రముఖులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలొ తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, మంద బాబు, గార్లపాటి వెంకటి, కాకటి నాగేష్, ప్రియాంక, కత్తి గోపి, నల్లగట్ల వీరయ్య, కాకటి లక్ష్మీనారాయణ ,దామెర్ల రాములు, కారుమంచి సాయిబు, నేలాల కిసింద్, పాల్గొన్నారు.

# సింగరేణి వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు



**ప్రతిష్టాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక**

**మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం**

**ఈ నెల 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో పురస్కార ప్రదానం**

**హర్షం వ్యక్తం చేసిన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -** సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సి.ఎం.ఎ. బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పీలెట్ ట్రిబ్యూనల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 23వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు. ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ ఎన్. బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు. ఛైర్మన్ గానే కాక, డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ఎన్. బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడి గా కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్స్ను కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి. బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు , కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది.

# టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**తెలంగాణ ప్రగతి శీల హమాలీ, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ పిలుపు**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయయాలని, కార్మికులకు తెలంగాణ ప్రగతి శీల హమాలీ, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు నూపా భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం, మూకమామిడి లో తెలంగాణ ప్రగతి శీల హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హమాలీ వర్కర్స్ వర్కర్స్ తో కలసి గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం నూపా భాస్కర్ మాట్లాడుతూ టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు ఈనెల 21 22 తేదీ లో నిజామబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, 21న భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతున్నదని తెలిపారు.ఈ బహిరంగ సభలో టియూసిఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రిష్ పటేల్ పాల్గొని ప్రసంగిస్తారని కావున కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. జులై 22న మహా సభ జరుగుతుందని ఈ మహాసభలను ఉన్నత విద్యా మండలి మాజీచైర్మన్ ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రారంభిస్తారని వారు తెలిపారు.ఈ సభలలో ముఖ్యంగా దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా , కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ పేరిట కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలు చేసే మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ఈ మహా సభల్లో ప్రధానంగా దేశంలో కార్మిక వర్గం ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించటం జరుగుతుందని తెలిపారు.ఈ సభలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీ వర్కర్స్, కెజిబివి, సింగరేణి, బీడీ, మున్సిపల్, భవన నిర్మాణరంగం, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన వర్కర్స్, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, తదితర రంగాల నుండి కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ సాత్రబోయిన సత్యనారాయణ, నాగేష్,ఈర్ల బాబు, సనిబోయిన, కరీం,వెంకటప్పయ్య,ఏఐపికేఎంఎస్ మండల కార్యదర్శి సాత్రబోయిన వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఉచిత నిర్బంధ విద్యను అందించాలి

**2009 విద్యా హక్కు చట్టన్ని అమలు చేయాలి**

**పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ**



**కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)-** ప్రైవేట్ కార్పొరేట్, విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, 2009 విద్యా హక్కు చట్టన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని పిడిఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ కుమార్ డిమాండ్ చేసారు.ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటాచారి కి పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యార్థికి ఉచిత నిర్బంధ విద్యను అందించాలని, ప్రశ్నార్థకంగా మారుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలన్నారు. 1476ప్రభుత్వ పాఠశాలల్లో 1,07,190 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్, విద్యాసంస్థలు ర్యాంకులను ఎరగా చూపుతూ అనుమతులకు మించి నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్స్ చేస్తూ, పేద,మధ్యతరగతి విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అనుమతులు లేకున్నా పుట్టగొడుగులోలే గల్లీకి ఒక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఏర్పడుతున్నాయని, అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో నిరుపేద విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ హామీ ప్రకారం ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని వారు ఈ సంధర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఏస్.యు జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేష్, జిల్లా నాయకులు కిరణ్,నాయకులు చరణ్, జశ్వంత్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని





**యోగా బూట్ క్యాంపు నిర్వహణ**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థలలో ఈనెల 14వ తేది నుండి ఈనెల 20వ తేది వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో యోగ బూట్ క్యాంపలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఈ యోగ క్యాంప్ నిర్వహణను ఉద్దశించి మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణా శిబిరాలు శారీరక, మానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్నితోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది అని అన్నారు. ఈ యోగ బూట్ క్యాంపలలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ అదేవిదంగా డిపార్ట్మెంట్లలో ఈ యోగ బూట్ క్యాంప్ లను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం యోగ బూట్ క్యాంప్ నిర్వహణ ఏరియా వర్క్ షాప్, పీవీకే.5ఇంక్లైన్ మైన్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పివికే.5 ఇంక్లైన్ మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, అనిల్ సాగర్ (అదనపు మేనేజర్), సాయి పవన్ (ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ), చిల్క రాజయ్య (ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ), ఏరియా వర్క్ షాప్ డిజిఎం(ఈ,ఎం) టి. శ్రీకాంత్, అధికారులు అనిల్, ఎ.ఉపేందర్, బి.శంకర్, ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ సాత్తర్ పాషా ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను కాల్చిచంపే విధానాన్ని ఆపాలి

**-శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కంగారును నిలిపివేయండి**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కేంద్ర ప్రభుత్వం తక్షణమే మావోయిస్టులను కాల్చి చంపే విధానాన్ని విరమించుకోవాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపరేషన్ కగార్ పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని ఆరోపించారు.మావోయిస్టును అంతం చేయడం కాదు, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం,ఆయుధాల విషయాన్నీ కూడా చర్చిద్దాం అంటూ కేంద్రా ప్రభుత్వానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మాత్రం తుపాకితోనే పరిష్కరిస్తామనడం హేయమైన చర్య అని అన్నారు.ఇది మావోయిస్టుల సమస్య కాదని ఆదివాసులందరిది అని తెలిపారు.

-అటవీ ప్రాంతాల్లో సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న మావోయిస్టులను నిర్మూలించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుంది అని తెలిపారు. అడవుల్లోని ఖనిజ సంపదను వనరులను కార్పోరేట్లకు దోచి పెట్టే ఆపరేషన్ కగారును ఆపాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు పాలపాటి అశోక్,కాశ బోయిన అయోధ్య,చిర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ గ్రామంలో ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్..





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్‌డీఆర్ఎఫ్ చీఫ్, రాహుల్ . ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు, అగ్ని ప్రమాదాలు, వరదలు వంటి సంఘటనలు సంభవించినప్పుడు ఎలాంటి సహాయక చర్యలు చెపట్టాలని బుధవారం (నేషనల్ డిసాజాస్టార్ రెస్పాన్స్ ఫోర్స్) టీం వారు చేపట్టే సహాయక చర్యలు, ప్రమాదాల నుండి ప్రజలను ఏ విధంగా రక్షించడం జరుగుతుందనే అంశములపై మాక్ డ్రిల్ నిర్వహించారు .భవనాలు కూలిపోయినప్పుడు, కొండచరియాలు విరిగిపడినప్పుడు, వినాశకరమైన వరదలు సంభవించినప్పుడు, తుఫానులు వంటి అనేక విపత్తుల సమయంలో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తమను తాము ఏ విధంగా రక్షించుకొని ప్రమాదాల నుండి బయటపడవచ్చునో వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్, ఎంఈఓ మంత్రి ప్రగడ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుభూక్య కేశయ నాయక్,ఎర్రగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి గ్రామంలోని పెద్దలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# రిటైర్మెట్ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలి

**-టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ను వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన వారికి ఇప్పటి వరకు బెనిఫిట్స్ ను చెల్లించకపోవటం దారుణం అన్నారు.దీని వలన రిటైర్మెంట్ ప్రణాళికలు దెబ్బతింటున్నాయని అన్నారు. విద్యార్థుల సంఖ్య ను బట్టి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంభించే ఆర్థిక విధానాల వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారని అన్నారు.పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం తీరు వలన పదవీ విరమణ పొందిన వారు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కట్టా పద్మ, అరవింద్ కుమాంర్,మండల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి,టీ.గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ 4వ తరగతి ప్రవేశాలు కొరకు బ్యాటరీ టెస్టులు



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువు తున్న విద్యార్థులు.. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరా బాద్ యొక్క ఆదేశానుసారం... అకింపేట.. కరీంనగర్.. ఆదిలాబాద్.. జిల్లాలోని స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం కొరకు సెలక్షన్స్...మండల స్థాయిలో బుధవారం నిర్వహించారు. 4 వ తరగతి చదువుతున్న 18 మంది బాల బాలికలు హాజయ్యారు. వర్టికల్ జంప్, షటిల్ రన్, బ్రాడ్ జంప్, ఫ్లెక్సిబిలిటీ పరీక్ష, ల్లో... విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయికి నలుగురు.. మనోజ్ కుమార్ ఎస్వీ ఎకాడమీ , నౌ రీన్, షణ్ముఖ, కావేరి ఎర్రిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారు అని విద్యాశాఖ అధికారి మురళీమోహన్ రావు బుధవారం తెలిపారు ఈ కార్య్ర కమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మారాబత్తుల జములయ్య, నరాల సాంబశివరెడ్డి, తల్లపు రెడ్డి, గోపిరెడ్డి, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉదారతను చాటుకుంటున్న ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు దంతాల





**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 18**

మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ రోజు రోజుకు తను ఉదారతను చాటుకుంటూ ప్రైవే టు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అంటూ అనే నినాదంతో మోటార్ సైకిల్ పై తన ర్యాలీని కనబరుస్తున్నా విషయాన్ని ప్రతి ఒక్కరిని కండ్లకు కట్టినట్టుగా చూపిస్తున్న దృశ్యం అందులో భాగంగా దంతాల సుధాకర్ అదే గ్రామంలో ఒక ఇద్దరు పిల్లలు ప్రైవేట్ బడికి వెళుతున్న విషయాన్ని గుర్తించిన సుధాకర్ వెనువెంటనే వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని ఒప్పించి ఉన్న ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారిని ఒప్పించారు అట్టి విషయంపై పిల్లల తల్లిదండ్రులు సుధాకర్ వెంట తన టూ వీలర్ బైక్ పాఠశాలకు పంపడం జరిగిందని అక్కడ ఉన్న స్థానికులు తెలిపారు ఇటువంటి ఉపాధ్యాయులు సమాజంలో ఉండటం చాలా అరుదు ప్రతి ఒక్కరూ సుధాకర్ కు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దాతల సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మడుపల్లి ఎంపీపీఎస్ హరిజనవాడ పాఠశాలలో కోనా సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు మాట్లాడుతూ మడుపల్లి హరిజనవాడ పాఠశాలలో విద్యకు కావలసిన అన్ని ఏర్పాట్లు పచ్చని చెట్లతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణము చూసి కార్పోరేట్ పాఠ శాల దీటుగా ఉండేటట్లు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగనవాడి టీచర్లు ఎండిఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేస్తాం

**-మూడు రోజుల్లో 86.92 లక్షల ఎకరాలకు 5,215 కోట్లు రైతుల ఖాతాల్లో వేసాం,-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): 9 రోజుల్లో 9,000 కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేసి తీరుతామని డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన మధిర నియోజకవర్గం బోనకల్ మండలం జానకిపురంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసంగించారు ఈనెల 16న ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు సోదరులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తూ వస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1,49,39,11 కోట్ల ఎకరాలకు తొమ్మిది వేల కోట్లు జమ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు బీమా వంటి కార్యక్రమాలతో ప్రతి సంవత్సరం రైతుల కోసం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పదేళ్ల పరిపాలించిన వారు వరి వేస్తే ఉరే అన్నారు, మేము వ్యవసాయాన్ని పండుగల మారుస్తున్నాం, సరిగ్గా వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామని తెలిపారు.

వ్యవసాయాన్ని పండుగలా మార్చి వరి ఉత్పత్తి పెంచి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాం అన్నారు. వరితోపాటు ఇతర పంటల ఉత్పత్తి రాష్ట్రంలో గణనీయంగా పెంచేందు కు అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

# దళిత మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలి

**-ఎంఎస్ పీ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్**



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్

కామేపల్లి మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దళిత మహిళలపై దాడులకు పాల్పడి కులం పేరుతో దూషించిన దోషులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఎంఎస్ పీ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్ చేశారు.

మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దాడిలో గాయపడిన చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆనంద్, లతో పాటు దాడిలో గాయపడిన మహిళలను బుధవారం ఎమ్మార్పీఎస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ. అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంతో దళితులపై దాడులు చేయటం సరైన విధానం కాదని అన్నారు. మరోసారి దళితులపై దాడి చేయాలంటే భయపడే విధంగా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల దాడిలో చిప్పలపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడ్డాడని ఆయన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పోలీస్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి దోషులను అరెస్టు చేయాలని,లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధ్యక్షులు పాటి బండ్ల ప్రసాద్, సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మామిడాల మోహన్ రావు, ఆదూరి ప్రసాద్, సింగరేణి మండలం నాయకులు, ఆదెర్ల రాములు, ఉపేందర్, అంజయ్య, నాగేంద్ర బాబు, శ్రీనివాస్,పాలె మదు, నాయకులు, కార్యకర్తలు బాధితులు తదితరులు.

# ఎస్సీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్- కమ్-మెయిన్స్) కోచింగ్ ప్రోగ్రాం కొరకు 2025-26 సంవత్సరమునకు తెలంగాణ లోని 33 జిల్లాల నుండి ఎస్సీ, ఎస్టీ, బిసి, బిసి- ఇ దివ్యాంగ నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు%tsstudycircle.co.in Director, TGSC Study Circle. Road No: 14, Opp: KBR Park, Banjara Hills, Hyderabad-500034, జూన్ 18 వ తేదీ నుంచి జూలై 7 వ తేదీ లోపు తమ తమ అప్లికేషన్స్ ను సమర్పించాలని డైరెక్టర్ ఏ నరసింహ రెడ్డి డిప్యూటీ డైరెక్టర్ ఎస్సీ.డి.డి,టి.జి.స్టడీ సర్కిల్ తెలిపారు.దరఖాస్తు దారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరానకు 3 లక్షలకు మించరాదని, ఏదైన గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై యుండవలెనని, ఇది ఫుల్ టైం రెసిడెన్షియల్ కోర్స్ టి.జి స్టడీ సర్కిల్ హైదరాబాద్ నందు 10 నెలల వ్యవధికి ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రాం కావున దరఖాస్తు దారుడు ఉద్యోగిగా ఉండరాదని తెలిపారు. అదే విధంగా ప్రవేశ పరీక్ష జూలై 13 న నిర్వహించడం జరుగుతుందనీ,ఎంట్రన్స్ టెస్ట్ ఇంగ్లీష్ మీడియం లో ఉంటుందని, సమయం, పరీక్ష కేంద్రం, హాల్ టికెట్స్ డౌన్ లోడ్ విషయాలు తదుపరి తెలియ జేయడం జరుగు తుందని తెలిపారు.ఇతర సమాచారం కొరకు TGSC Study Circle, Hyderabad వారిని గాని, 9032 077276 నెంబరు ను సంప్రదించాలని కోరారు.

# భట్టి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకుడు

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గాదె నరోత్తమరెడ్డి బుధవారం మధిర లోని భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి విద్యుత్, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన గాదె నరోత్తమరెడ్డికి మల్లు భట్టి విక్రమార్క కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, అట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నరోత్తమ రెడ్డి తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ సత్తా చాటేందుకు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, నాయకులు మోదుగు సుధీర్ బాబు. శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ నెహ్రు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దప్రోలు సైదులు, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరావు, బాబు, అచ్చయ్య, రామారావు తదితరుల పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు స్వీకరణ.



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్

భూభారతి సర్వేలో భాగంగా బనిగండ్లపాడు, పెగళ్ళపాడు గ్రామాలలో బుధవారం తహశీల్దార్ మన్నే. ఉషా శారద ఆధ్వర్యంలో భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు. బనిగండ్లపాడు లో 109. పెగళ్ళపాడు లో 66 దరఖాస్తులు పరిశీలించాలని రైతులు దరఖాస్తులు చేసుకున్నారు.రెవెన్యూ సదస్సులో రైతులు తన సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, తహశీల్దార్ ఉషా శారద, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్,రాజశేఖర్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్నం. పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి,పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు యన్నం సత్యనారాయణరెడ్డి, దేవరకొండ రాజీవ్ గాంధీ,మాజీ ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు, సొసైటీ డైరెక్టర్ వేమిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు పెద్దమళ్ళ మోహన్ రావు, మిద్దె.వెంకటేశ్వర్లు,శీలం నరేందర్ రెడ్డి, నంద్రు పురుషోత్తం, వేమిరెడ్డి రామిరెడ్డి, రాంబాబు, తాళ్లూరి నాగరాజు, రైతులు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సైనికులకు మద్దతు దివ్యాంగుల తిరంగ ర్యాలీ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా...యుద్ధం చేసిన సైనికులకు మద్దతు గా తెలంగాణ దివ్యాంగుల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం తిరంగ ర్యాలీ నిర్వహిం చారు.మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ, పొట్టిశ్రీరాములు సెంటర్ మీదుగా ఎంపీడీఓ కార్యాలయం నుంచి మార్కెట్ కమిటి కార్యాలయం వరకు సాగింది.జాతీయ జెండాలను చేత పట్టి నినాదాలు చేశారు. త్రివిధ దళాలకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...త్రివిధ దళాల సత్తాను చాటారని అన్నారు.దేశం అంతా సైనికులకు రుణపడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘీభావంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు.నాయకులు బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, కొండా హర్ష,తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్.పి.వి.చలమయ్య, బాకీ రామకృష్ణ,చిర్రా బిక్షం, గురు, వీరన్న,తేజావత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.